# ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

కామారెడ్డి/లింగంపేట/మద్నూర్/బీబీపేట్/నస్రుల్లాబాద్/బిచ్కుంద/బాన్సువాడ, సెప్టెంబర్17: కామారెడ్డి, లింగంపేటలో సోమవారం రాత్రి ప్రారంభమైన వినాయక నిమజ్జనం మంగళవారం రాత్రి వరకు ప్రశాంతంగా కొనసాగింది. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని టేక్రియాల్ చెరువులో, లింగంపేటలోని పెద్ద వాగులో గణేశుడి విగ్రహాలను నిమజ్జనం చేశారు. నగరేశ్వర ఆలయం వద్ద ప్రారంభమైన శోభాయాత్ర మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో నిర్వహించారు. మండలంలోని పోతాయిపల్లి, కోర్పోల్, భవానీపేట, బాణాపూర్, కన్నాపూర్ తదితర గ్రామాల్లో వినాయకుల నిమజ్జనం పూర్తయ్యింది. లింగంపేటలో నిమజ్జనం తిలకించడానికి వచ్చిన భక్తులకు సంగన్నగారి రవీందర్ గౌడ్ అల్పాహారం పంపిణీ చేశారు. స్థానిక పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

మద్నూర్ మండలంలో మంగళవారం మధ్యాహ్నం ప్రారంభమైన వినాయకుల నిమజ్జన శోభాయాత్ర అర్ధరాత్రి వరకు కొనసాగింది. చిన్నాపెద్ద తేడాలేకుండా నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు. సుమారు 40 విగ్రహాలను స్థానిక మైసమ్మ చెరువులో నిమజ్జనం చేశారు. పెద్ద విగ్రహాల నిమజ్జనానికి క్రేన్‌ను వినియోగించారు. బీబీపేట మండల కేంద్రంతో పాటు మాందాపూర్, యాడారం, తుజాల్‌పూర్, మాల్కాపూర్, ఉప్పర్‌పల్లి, జనగామ తదితర గ్రామాల్లో వినాయకులను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

నస్రుల్లాబాద్ మండలం దుర్కి, నాచుపల్లి, నెమ్లి, నస్రుల్లాబాద్ గ్రామాల్లో గణేశ్ నిమజ్జన శోభాయాత్రను నిర్వహించారు. నస్రుల్లాబాద్‌లో సూర్య గణేశ్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బిచ్కుందలో వినాయక నిమజ్జన శోభాయాత్రను జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే, బిచ్కుంద మఠాధిపతి సోమాయప్ప స్వామి జెండాను ఊపి ప్రారంభించారు. వార్కారీల సంప్రదాయ భజనలు, చిన్నారుల నృత్యాల మధ్య శోభాయాత్ర కొనసాగింది. బాన్సువాడలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనాన్ని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ప్రారంభించారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకున్నారు. సబ్ కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్మన్ గంగాధర్, మాజీ జడ్పీటీసీ విజయ, పద్మశాలీ సంఘం సభ్యులు నరహరి, బాలకృష్ణ, బాలరాజ్, వనం అనిల్, విజయలక్ష్మి, బిజ్జులత తదితరులు ఉన్నారు.


కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని టేక్రియాల్ చెరువులో వినాయకుడి నిమజ్జనం


కామారెడ్డిలో నిమజ్జనానికి తరలుతున్న వినాయకులు


బిచ్కుందలో..


బాన్సువాడలో నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్


లింగంపేటలో..


నస్రుల్లాబాద్‌లో..


మద్నూర్ మైసమ్మ చెరువులో క్రేన్ సహాయంతో గణేశుడి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న భక్తులు

## తెలంగాణ తల్లి విగ్రహాలు, చిత్రపటాలకు క్షీరాభిషేకం


భిక్కనూరులో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాన్సువాడ/మాచారెడ్డి/భిక్కనూరు/రామారెడ్డి, సెప్టెంబర్ 17 : తెలంగాణ సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహానికి బదులు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని బీఆర్ఎస్ నాయకులు నిరసిస్తూ బాన్సువాడలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, చాకలి సాయిలు, మహేశ్, రమేశ్ యాదవ్, నర్సింహులు గౌడ్, శివసూరి, గంగారాం, సంజయ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**మాచారెడ్డి, రామారెడ్డి మండలాల్లో..**


మాచారెడ్డిలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాచారెడ్డి మండలంలోని గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్ లో తెలంగాణ తల్లి చిత్ర పటానికి మంగళవారం బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పగడాల బాల్‌చంద్రం మాట్లాడారు. సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం తెలంగాణ ప్రజలను అవమాన పరచడమేనని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజాగౌడ్, హంజీనాయక్, బుస శ్రీనివాస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు. రామారెడ్డిలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రంగు రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ.. ఢిల్లీ పెద్దల మన్ననలు పొందేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయం సమీపంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, రైతుబంధు సమితి మండల మాజీ కన్వీనర్ గురజాల నారాయణరెడ్డి, నాయకులు పడిగెల శ్రీనివాస్, ప్రసాద్, రెడ్డిపేట్ ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు. భిక్కనూరులో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వేణు, రాంచంద్రం, సాయిరెడ్డి, మల్లేశం, నరేశ్, రాజమౌళి, వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, సాయాగౌడ్, సాయిలు, ప్రభాకర్, బసవయ్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.


బాన్సువాడలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## టేక్రియాల్ చెరువు పరిశీలన


ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, సెప్టెంబర్ 17 : గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. అడ్లూర్ ఎల్లారెడ్డి (టేక్రియాల్ సమీపంలో) చెరువులో గణేశ్ నిమజ్జనాన్ని కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణేశ్ నిమజ్జనం వద్ద నీటి ప్రవాహంలో ఎవరినీ అనుమతించకూడదని చెప్పారు. క్రేన్‌ల సహాయంతో విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రాత్రి వేళలో లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలని, పోలీసు బందోబస్తు నిర్వహించాలని అన్నారు. గజ ఈతగాళ్లను అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ, మున్సిపల్ కమిషనర్ సుజాత, మున్సిపల్, పోలీసు, ఫైర్, మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

**బాన్సువాడలో సబ్ కలెక్టర్..**

బాన్సువాడ, సెప్టెంబర్ 17 : బాన్సువాడలోని కల్కి చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి మంగళవారం పరిశీలించారు. సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. సబ్ కలెక్టర్ వెంట తహసీల్దార్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, వార్డు అధికారులు శ్రీనివాస్ రెడ్డి, జగన్‌గౌడ్, గిర్దావరి అశోక్, మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మొక్కలు నాటి సంరక్షించాలి


బీబీపేటలో మొక్కను నాటుతున్న అధికారులు

బీబీపేట్, సెప్టెంబర్ 17 : మొక్కలు నాటి సంరక్షించాలని మండల ప్రత్యేకాధికారి సతీశ్ యాదవ్, ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్, ఎంపీవో కృష్ణ అన్నారు. బీబీపేటతోపాటు యాడారం, మాందాపూర్, మల్కాపూర్ తదితర గ్రామాల్లో మంగళవారం రోడ్డుకు ఇరువైలా మొక్కలు నాటారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి చెక్కు అందజేత


చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

కామారెడ్డి, సెప్టెంబర్ 17 : పట్టణంలోని 43వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు యాద నర్సయ్య మృతి చెందాడు. ఆయన కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ బీఆర్ఎస్ పార్టీ తరపున రూ.రెండు లక్షల చెక్కును మంగళవారం అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిప్పిరి వెంకటి, మాజీ వైస్ చైర్మన్ కుంబాల రవియాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్‌రెడ్డి, 43వ వార్డు అధ్యక్షుడు సట్టా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి


నస్రుల్లాబాద్ మండలం మైలారంలో విశ్వకర్మ జయంతిని నిర్వహిస్తున్న వడ్ల కమ్మరి సంఘం బాధ్యులు

కామారెడ్డి/ ఎల్లారెడ్డి రూరల్/ మద్నూర్/ నస్రుల్లాబాద్/ గాంధారి, సెప్టెంబర్ 17 : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో విశ్వకర్మ జయంతిని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రమేశ్‌రెడ్డి పూలమాలలు వేశారు. కామారెడ్డి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కాళికాదేవి ఆలయంలో విరాట్ విశ్వ కర్మ భగవానుడి జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, ఎస్పీ సింధూ శర్మ, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ, బీసీ అభివృద్ధి ఇన్‌చార్జి అధికారి చందర్, వసతి గృహాల సంక్షేమ శాఖ అధికారులు చక్రధర్, నరేశ్, సునీత, పవన్, విశ్వకర్మ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్ మండలంలోని మైలారం గ్రామంలో వడ్ల కమ్మరి సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షుడు సాయిబాబా, ఉపాధ్యక్షుడు వెంకటి, సభ్యులు సతీశ్, పవన్, విఠల్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డిలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణ స్థలంలో విశ్వకర్మ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, ప్రత్యేకపూజలు చేశారు. జెండాను ఎగురవేసిన అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వంగల సంగమేశ్వర్ చారి, ప్రధాన కార్యదర్శి నవీన్ చారి, సభ్యులు పాల్గొన్నారు. మద్నూర్‌లోని విఠలేశ్వర ఆలయంలో విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు చేశారు. పలువురు భక్తులు భజనలు చేస్తూ, కీర్తనలు పాడుతూ శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. గాంధారిలోని బ్రహ్మంగారి ఆలయ ప్రాంగణంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రధాన వీధుల్లో విశ్వకర్మ చిత్రపటాన్ని ఊరేగించారు.


ఎల్లారెడ్డిలో జెండాను ఆవిష్కరిస్తున్న విశ్వకర్మ కులస్తులు

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


కామారెడ్డిలో టీఎన్జీవోస్ భవనంలో జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

ఎల్లారెడ్డి/ లింగంపేట/నాగిరెడ్డిపేట/ గాంధారి/బాన్సువాడ రూరల్/నస్రుల్లాబాద్/బీబీపేట్/ పెద్దకొడప్‌గల్/కామారెడ్డి, సెప్టెంబర్17: జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు మంగళవారం నిర్వహించారు. ఎల్లారెడ్డి తహసీల్ కార్యాలయంలో ఆర్డీవో మన్నె ప్రభాకర్, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సాయిబాబా, బల్దియా కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ సుజాత జాతీయ జెండాను ఎగురవేశారు. లింగంపేట తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నరేశ్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు నారాగౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించి జాతీయ జెండాను ఆ పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు దత్తురాం ఎగురవేశారు. నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ప్రభాకర్, తహసీల్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. గాంధారి తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ సతీశ్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజేశ్వర్, విండో కార్యాలయంలో విండో చైర్మన్ సాయికుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఆంజనేయులు, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం గంగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. బాన్సువాడ మండలంలోని సోమేశ్వర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఎంపీడీవో బషీరుద్దీన్ జాతీయ జెండా ను ఎగురవేశారు. నస్రుల్లాబాద్‌లోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రత్యేకాధికారి దయానంద్, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రవీణ్, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సై వెంకట్రావ్, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేకాధికారులు జెండాలను ఎగురవేశారు. బీబీపేట్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ సతీశ్‌యాదవ్, ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో ఎక్సైజ్ సీఐ మధుసూదన్‌రావు, యాడారంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో స్పెషల్ ఆఫీసర్ కృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పెద్దకొడప్‌గల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మహేందర్, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ దశరథ్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కామారెడ్డిలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సింధూ శర్మ, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ, కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, టీఎన్జీవోస్ భవనంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు.

కామారెడ్డిలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు అరుణతార, బాన్సువాడలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**WANTED**

★ అనఘా షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్ (M/F), అర్హత (డిగ్రీ) సాలరీ 15,000/- Month మరియు అనుభవం గల ఎలక్ట్రీషన్ (డిప్లొమ ఎలక్ట్రీషన్) సాలరీ 15,000/- Month కావలెను. ఆసక్తిగలవారు వెంటనే ఐడి ప్రూఫ్, ఫోటో, స్టడీ సర్టిఫికేట్‌తో నేరుగా సంప్రదించగలరు.
NTZ-340395

**WANTED**

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## ఎల్లారెడ్డిలో వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు


ఎల్లారెడ్డిలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రజా ప్రతినిధులు

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 17: ఎల్లారెడ్డి పట్టణ పెద్ద చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని వినాయక మండపాల నిర్వాహకులు వినాయక నిమజ్జన శోభాయాత్రను మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు కొనసాగించే అవకాశం ఉండడంతో.. అందుకు అనుగుణంగా పెద్ద చెరువు వద్ద అగ్నిమాపక, విద్యుత్, మున్సిపల్ సిబ్బంది ఏర్పాట్లను పూర్తిచేశారు. వినాయక విగ్రహాలను వాహనాలు వరసలో తీసుకువచ్చేలా బారీకేడ్లు ఏర్పాటు చేశారు. చెరువు వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. చిన్న విగ్రహాలను మున్సిపల్ సిబ్బంది మెట్ల మార్గంలో తీసుకెళ్లి నిమజ్జనం చేయనున్నారు. పెద్ద చెరువు వద్ద నిమజ్జనానికి చేసిన ఏర్పాట్లను ప్రజా ప్రతినిధులు మంగళవారం పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఏర్పాట్లు పరిశీలించిన వారిలో బల్దియా వైస్ చైర్‌పర్సన్ ముత్యాల సుజాత, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, కౌన్సిలర్లు ఎరుకల సాయిలు, అల్లం శ్రీనివాస్, నాయకులు మంచిర్యాల విద్యాసాగర్, నునుగొండ శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్, గాదె తిరుపతి, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## చీనూర్‌లో అన్నప్రసాద వితరణ

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 17: మండలంలోని చీనూర్ గ్రామంలో హనుమాన్ యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. భక్తులు పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండపం వద్ద రాత్రి నిర్వహించిన భజన భక్తులను అలరించింది.


అన్నప్రసాద వితరణ చేపడుతున్న యువకులు

## విద్యార్థులకు అభినందన




రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రామారెడ్డి, సెప్టెంబర్ 17: సదాశివనగర్ మండలం ధర్మారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చాటారు. పాఠశాలకు చెందిన సాత్విక జావెలిన్ త్రోలో గోల్డ్ మెడల్, ఎస్.భవాని, ఎండీ ఆస్కాన్ గోల్డ్ మెడల్ సాధించారు. దీంతో వారు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పీడీ శ్రీనివాస్ తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను హెచ్ఎం యూసుఫ్, ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రభుత్వ పథకాలపై చర్చ

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 17: మండలంలోని వదలపర్తి, పోచారం, మాల్తుమ్మెద, గోలిలింగాల గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలపై చర్చించారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోపాల్‌పేట ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌గా రాంప్రసాద్



నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 17: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌గా రాంప్రసాద్ నియమితులయ్యారు. 11 ఏండ్లుగా ఇక్కడ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించిన శ్రీలత బదిలీపై పెద్ద శంకరంపేట మండలానికి వెళ్లారు. సంగారెడ్డి జిల్లా రాంచంద్రాపురం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న రాంప్రసాద్ బదిలీపై గోపాల్‌పేట ఆదర్శ పాఠశాలకు వచ్చారు.